

భౌతికశాస్త్రం పరీక్షకు 21,380 మంది హాజరు

డిఇఒ వెంకటరమణ

ప్రజాశక్తి - భీమవరం

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం నిర్వహించిన భౌతికశాస్త్రం పరీక్షకు 22,139 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 21,380 మంది హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ తెలిపారు. సుమారు 759 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని 96.57 శాతం హాజరు నమోదైందని తెలిపారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. ఎస్ఎస్సి (ఒపిఎన్ఎస్) సాంకేతిక విజ్ఞాన పరీక్షకు 778 మందికి గాను 668 మంది హాజరు కాగా 110 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్మీడియట్ (ఒపిఎన్ఎస్) భౌతికశాస్త్రం, రాజనీతి, పౌర శాస్త్ర పరీక్షలకు 1,646 మందికి గాను 1489 మంది హాజరయ్యారు. సుమారు 50 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

బిసి ఓట్లపై గురి..!

- ఎంపీ అభ్యర్థుల ఎంపికలో వైసిపి ఎత్తుగడ
- ఏలూరు, నరసాపురం రెండుచోట్ల ఎంపీ అభ్యర్థులుగా బిసిలే
- జిల్లాలో బలమైన శెట్టిబలిజ, యాదవుల ఓట్లు కొల్లగొట్టే వ్యూహం
- అదేదారిలో టిడిపి, ఏలూరు టిక్కెట్ ఇరువురు యాదవ సామాజిక తరగతికే
- నరసాపురం ఎంపీ స్థానం బిజెపికి కేటాయించడంతో టిడిపి ఏమీచేయలేని పరిస్థితి
- ఏలూరు ఎంపీ అభ్యర్థులు ఇద్దరూ స్థానికేతరులే కావడం కొసమెరుపు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో బలమైన బిసి తరగతికి చెందిన శెట్టిబలిజ, యాదవుల ఓట్లను కొల్లగొట్టేందుకు వైసిపి ఎత్తుగడ వేయగా, టిడిపి సైతం అదేదారిలో అడుగులు వేసిన పరిస్థితి నెలకొంది. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికలో వైసిపి, టిడిపి ఒకే దారిలో నడవగా, నరసాపురం పార్లమెంట్ ఎంపికలో మాత్రం కొంత ఇంకా ఎటూతేలని పరిస్థితి నెలకొంది. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థులుగా టిడిపి, వైసిపి యాదవ సామాజిక తరగతికి చెందిన అభ్యర్థులను ఎంపిక చేశాయి. నరసాపురం ఎంపీ అభ్యర్థిగా శెట్టిబలిజ తరగతికి చెందిన గూడూరి ఉమాబాలను వైసిపి ఎంపికచేయగా, ఈ స్థానం పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించడంతో టిడిపి ఏమీచేయలేని పరిస్థితి నెలకొంది. ఇరు పార్టీలు ఆర్థిక బలంతోపాటు, సామాజిక తరగతి లెక్కలను పక్కగా వేసుకుని అభ్యర్థుల ఎంపిక జరిపినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఏలూరు ఎంపీ అభ్యర్థిగా ప్రస్తుత మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్కుమార్ యాదవ్ను చాలా రోజుల క్రితమే వైసిపి ప్రకటించింది. టిడిపి మాత్రం తమ అభ్యర్థి ఎంపికలో నాన్చుడి ధోరణి అవలంభించడంపై తీవ్ర విమర్శలు సైతం వెల్లువెత్తాయి. ఎట్టకేలకు శుక్రవారం టిడిపి ఏలూరు ఎంపీ అభ్యర్థిగా మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అల్లుడు పుట్టా మహేష్ యాదవ్ను పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఎంపీ అభ్యర్థి ఎంపికలో రెండు పార్టీలు ఒకే తరహాలో ముందుకు సాగాయి. ఏలూరు పార్లమెంట్ పరిధిలోని దెందులూరు, కైకలూరు, కలిదిండి, మండవల్లి, ద్వారకాతిరుమల, న్యూజీవీడు వంటి నియోజకవర్గాల్లో యాదవ సామాజిక తరగతి ఓట్లు ఎక్కువగా ఉన్నాయి.

గోదారి గలగలలు

దీంతో బిసికి టిక్కెట్ ఇచ్చామంటూ చెప్పుకోవడంతోపాటు, యాదవుల ఓట్లను తమవైపు తిప్పుకునేందుకు వైసిపి పాచిక పన్నింది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతుండడంతో పార్లమెంట్ అభ్యర్థికి ఓటు వేసిన అదే సామాజిక తరగతి ఓటర్లు అసెంబ్లీ అభ్యర్థికి కూడా వేస్తారని, దీంతో అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోవచ్చని ఎత్తుగడ వైసిపి వేసినట్లు తెలుస్తోంది.

ఎత్తుగడ ఫలించేనా?

నరసాపురంలోని పార్లమెంట్ పరిధిలో శెట్టిబలిజ, ఏలూరు పార్లమెంట్ పరిధిలో యాదవ సామాజిక తరగతి ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. ఈ రెండు సామాజిక తరగతులు గత నుంచి టిడిపికి మద్దతుగా నిలుస్తూ వస్తున్నాయి. టిడిపికి బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న ఈ రెండు బిసి తరగతికి చెందిన ఓట్లను తమవైపు తిప్పుకునేందుకు వైసిపి రెండు ఎంపీ సీట్లను బిసిలకు కేటాయించి ఎత్తుగడ వేసినట్లు చర్చ కొనసాగుతోంది. ఈ ఎత్తుగడలో భాగంగానే ముందుగానే కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ను, గూడూరి ఉమాబాలను ఎంపీ అభ్యర్థులుగా ప్రకటించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వీరు ముమ్మరంగా ప్రచారం సైతం నిర్వహిస్తున్నారు. ఏలూరు ఎంపీ టిక్కెట్ వైసిపి యాదవ సామాజిక తరగతికి కేటాయించడంతో టిడిపి డైలమాలో పడింది. అదేసామాజిక తరగతికి టిక్కెట్ ఇవ్వకపోతే గెలుపు కష్టమన్నట్లు ఆశావహ నాయకుల్లో చర్చలు సాగాయి. దీంతో కామవరపుకోటకు చెందిన గోరుముచ్చు గోపాల్ యాదవ్ను బరిలోకి దింపనున్నట్లు పెద్దఎత్తున ప్రచారం సాగింది. గౌడ సామాజిక తరగతికి చెందిన అభ్యర్థిని దించాలన్న ఆలోచన సైతం చేసినట్లు తెలిసింది. ఎన్నో వడపోతల అనంతరం యనమల రామకృష్ణుడు అల్లుడు పుట్టా మహేష్ యాదవ్కు టిక్కెట్ కేటాయించారు. ఇరుపార్టీలు ఆర్థిక బలం ప్రాతిపదికన అభ్యర్థులను ఎంపికచేయగా, ఇరువురు అభ్యర్థులు స్థానికేతరులు కావడం విశేషం. వైసిపి అభ్యర్థి కారుమూరి సునీల్కుమార్ యాదవ్ పశ్చిమగోదావరి జిల్లా తణుకు ప్రాంతానికి చెందిన వ్యక్తికాగా, టిడిపి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ కడపజిల్లాకు చెందిన వ్యక్తి.


గతానికి భిన్నంగా అభ్యర్థుల ఎంపిక

ఏలూరు పార్లమెంట్ అభ్యర్థుల ఎంపిక గత ఎన్నికలకు భిన్నంగా సాగిందని స్పష్టంగా తెలుస్తోంది. గత ఎన్నికల సరళిని పరిశీలిస్తే టిడిపి ఏలూరు ఎంపీ టిక్కెట్ను 1989 నుంచి 2019 వరకూ కమ్మ సామాజిక తరగతి వారికే కేటాయించింది. బోళ్ల బుల్లిరామయ్య, తర్వాత మాగంటిబాబు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ సైతం అదే సామాజిక తరగతికి చెందిన సినీనటుడు కృష్ణ, తర్వాత, మాగంటి బాబు, అనంతరం 2004, 2009లో కావూరి సాంబశివరావుకు కేటాయించిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర విభజన తర్వాత వైసిపి 2014లో కాపు సామాజిక తరగతికి చెందిన తోట చంద్రశేఖర్కు, 2019లో వెలమ దొర సామాజిక తరగతికి చెందిన మాజీ మంత్రి కోటగిరి విద్యాధరరావు కుమారుడు శ్రీధర్కు టిక్కెట్ కేటాయించారు. ఈసారి రెండు పార్టీలు బిసి తరగతిలోని యాదవ సామాజిక తరగతికి టిక్కెట్ కేటాయించిన పరిస్థితి నెలకొంది. ఆర్థిక బలంలేదన్న కారణంతో టిడిపి మాజీ ఎంపీ మాగంటిబాబును పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో వైసిపి నుంచి ఎంపీగా పోటీచేసి గెలిచిన కోటగిరి శ్రీధర్ ఈసారి పోటీకి దూరంగా ఉన్న పరిస్థితి. నరసాపురం పార్లమెంట్ టిక్కెట్ సైతం అత్యధిక క్షత్రియ సామాజిక తరగతికి కేటాయించిన పరిస్థితి నెలకొంది. ఈసారి నరసాపురం ఎంపీ టిక్కెట్ బిజెపి ఎవరికి కేటాయిస్తుందో ఇంకా తేలాల్సి ఉంది.

పదో తరగతి పబ్లిక్ దందా..!

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో కొత్త దందా తెరపైకొచ్చింది. పబ్లిక్ పరీక్షల నిర్వహణ పేరుతో ప్రయివేటు పాఠశాలల విద్యార్థుల నుంచి రూ.200 నుంచి రూ.500 వరకూ అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా వసూలు చేసిన సొమ్ము మొత్తాన్ని ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం ప్రభుత్వ పాఠశాలలకు అందించినట్లు తెలిసింది. అయితే ఈ తతంగమంతా విద్యా శాఖకు తెలిసే జరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ వసూళ్లపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- పరీక్షల నిర్వహణ పేరుతో అక్రమ వసూళ్లు
- ప్రయివేట్ పాఠశాల విద్యార్థుల నుంచి రూ. 200 నుంచి రూ.500 వసూలు
- ఆ సొమ్ము మొత్తాన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్నామంటున్న ప్రయివేటు పాఠశాలల యాజమాన్యం
- విద్యా శాఖ కనుసన్నల్లోనే జరుగుతోందని విమర్శలు



ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో పదో తరగతి పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకూ తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం పరీక్షలు జరిగాయి. ఈ నెల 30వ తేదీ వరకూ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ పకడ్బంధీగా ఏర్పాట్లు చేసింది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన 21,341 విద్యార్థులు, గతేడాది పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు 6,085 మంది కలిపి 27,426 మంది 127 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నారు. పరీక్షల నిర్వహణకు 127 మంది చీఫ్ సూరింటెండెంట్లు, 127 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 15 మంది అడిషనల్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 22 మంది మొదటి కస్టోడియన్లు, మరో 22 మంది, రెండో కస్టోడియన్లు అధికారులను నియమించారు.

ఫ్లయింగ్ స్క్వాడ్లు ఆరుగురు, సి కేటగిరి రూటు ఆఫీసర్లు 24 మంది, రూటు ఆఫీసర్లు 8 మంది, సహాయ రూట్ ఆఫీసర్లు ఎనిమిది మంది సిట్టింగ్ స్క్వాడ్లు 24 మంది, ఇన్విజిలేటర్లు 1,390 మందిని నియమించారు. విద్యార్థులు పరీక్ష రాసిన తర్వాత పరీక్షా పత్రాలను 22 స్టోరేజ్ పాయింట్లులో భద్రపరుస్తున్నారు. సీసీ కెమెరాల నిఘాలో జరుగుతున్న పరీక్షలను వీరంతా నిరంతరం పరీక్షిస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకూ జరిగిన పరీక్షల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. అయితే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఎంత పకడ్బంధీగా జరుగుతున్నప్పటికీ అక్రమ వసూళ్లు కలకలం రేపాయి. పరీక్షల ప్రారంభానికి ముందే ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు పరీక్షల నిర్వహణ పేరుతో విద్యార్థుల నుంచి రూ.200 నుంచి రూ.500 వరకూ వసూలు చేసి ప్రభుత్వ పాఠశాలలకు అందించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ సొమ్ముతో పరీక్షా కేంద్రాలకు వచ్చిన ఇన్విజిలేటర్లకు, ఇతర పరీక్ష నిర్వహణ సామగ్రికి, పరీక్షల పర్యవేక్షణ కేంద్రాలకు వచ్చే వివిధ స్థాయి అధికారులకు వివిధ ఖర్చుల ఖర్చు చేయడం జరుగుతుందని ఓ ప్రయివేటు పాఠశాల ఉపాధ్యాయుడు తెలిపారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాల నిర్వహణ కూడా ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రూ.500 నుంచి రూ.వెయ్యి సొంత డబ్బులు పరీక్షల నిర్వహణకు వెచ్చించినట్లు మరో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు తెలిపారు. అయితే విద్యార్థులు కాపీకి పరీక్షల నిర్వహణ అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు కూడా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అయితే నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వసూళ్లకు పాల్పడడంతో అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాలకు వచ్చే ఇన్విజిలేటర్ గాని ఇతర ఏ అధికారులను కూడా ప్రలోభ పెట్టకూడదని ఉన్నప్పటికీ ఆ నిబంధన తుంగలోతొక్కి మరీ వసూలు చేసిన సొమ్మును వారికే ఖర్చు చేస్తున్నామని చెప్పడం పలు విమర్శలకు తావిస్తున్నాయి. అయితే ఈ తాతంగమంతా జిల్లా విద్యాశాఖ అధికారుల కనుసన్నల్లోనే జరిగిందని పలు ఆరోపణ వినిపిస్తున్నాయి. అయితే దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫీజుల పేరుతో అక్రమంగా దోచుకుంటున్న ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు పరీక్షల నిర్వహణ పేరుతో వసూళ్లకు పాల్పడడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నిస్తున్నారు. అయితే జిల్లాలో ఇంత తతంగం జరుగుతున్నా జిల్లా అధికారి యంత్రాంగం ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు అక్రమ వసూళ్లపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

కఠిన చర్యలు తీసుకుంటాం..

డిఇఒ వెంకటరమణ



పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారు. పరీక్షల నిర్వహణకు కేంద్రాల దగ్గర నుంచి అధికారుల నియామకం, మౌలిక వసతుల కల్పన అన్నీ ప్రభుత్వ పరంగానే చేశాం. ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడడం నిబంధనలకు పూర్తి విరుద్ధం. ఇలా వచ్చిన సొమ్మును ప్రభుత్వ పాఠశాలలకు అందించడం కూడా నిబంధనలకు విరుద్ధమే. ఇటువంటి ఘటనలు తన దృష్టికి ఇప్పటివరకూ రాలేదు. అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు తెలిస్తే ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటాం.

పటిష్టంగా మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అమలు

- ఐదు చెక్ పోస్టులు ఏర్పాటు, రూ. 20 లక్షలు సీజ్
- 4 వేల మందిపై బైండోవర్ కేసులు నమోదు
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పి అజిత వేజెండ్ల

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ పటిష్టంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి అజిత వేజెండ్ల అన్నారు. ఇప్పటికే ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగులు, విగ్రహాలు, శిలాఫలకాలకు ముసుగులు వేసినట్లు తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా 41 ఫిర్యాదులు అందాయని, దీనిలో 29 ఫిర్యాదులు పరిష్కరించినట్లు తెలిపారు. 19 ఫిర్యాదులు గంటా 40 నిమిషాల్లో పరిష్కరించినట్లు తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, వీటిని బయటపెట్టిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు. కలెక్టరేట్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పి అజిత వేజెండ్లతో కలిసి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఐదు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని రాజకీయ పార్టీల వాహనాలతో పాటు సామాన్య ప్రజానీకానికి సంబంధించిన అన్ని రకాల వాహనాలు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ.20 లక్షలు సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార అనుమతులకు వివిధ రాజకీయ పార్టీల నుంచి 101 దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని, దీనిలో 91కి అనుమతులిచ్చినట్లు తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన 11 మంది వాలంటీర్లను విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. ఇప్పటివరకూ ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులు తీసుకున్నామని, ఇక నుంచి ఫారం - 6 మాత్రమే అమలు చేస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ వరకూ ఓటర్లు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్న విషయాన్ని గమనించాలన్నారు. జిల్లాలో 41 శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, మీడియా ప్రతినిధులకు 60 వేల పోస్టల్ బ్యాలెట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పి అజిత వేజెండ్ల మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలు జరుగుతున్న నేపథ్యంలో వివిధ సెక్షన్లపై అంత అవగాహన కలిగి ఉండాలన్నారు. 123, 125, 126, 143, 148 వంటి సెక్షన్లపై అవగాహన ఉండాలని, ముఖ్యంగా సెక్షన్ 149, సెక్షన్ 153, సెక్షన్ 153 బిలపై అవగాహన లేకపోతే మూడేళ్లు జైలు శిక్ష పడే అవకాశం ఉందని చెప్పారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా రెండు గ్రూపులు మధ్య రెచ్చగొట్టే చర్లపై కఠినంగా వ్యవహరించనున్నామన్నారు. అలాగే ఇన్స్టాగ్రామ్, వాట్సప్ వంటి గ్రూపుల అడ్మిన్లు మరింత అప్రమత్తంగా ఉండి కొన్ని నిబంధనలు పాటించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా 4 వేల బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పి, జిల్లా కలెక్టర్

లౌకిక ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలి

భగత్సింగ్ వర్ధంతి సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు



తణుకులో...

ప్రజాశక్తి - తణుకు రూరల్

లౌకిక ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడమే భగత్సింగ్కు నిజమైన నివాళి అని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం ఎన్జిఒ హోమ్లో భగత్ సింగ్ 92వ వర్ధంతిని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. దేశం కోసం, భవిష్యత్తు తరాలకోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించిన వ్యక్తి భగత్ సింగ్ అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో కనీసం పాల్గొనివారు నేడు కేంద్రంలో పాలించడం బాధాకరమన్నారు. మతం, కులం, ప్రాంతం పేరుతో ప్రజలను చిల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎఎ వంటి వాటిని తీసుకొచ్చి ముస్లింలను అణగతొక్కాలనే ప్రయత్నాని అందరూ ఖండించాలన్నారు. ఢిల్లీలో రైతులు సుదీర్ఘ కాలంగా పోరాటం చేస్తున్న పాలకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. నాడు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మరో స్వాతంత్ర్య ఉద్యమం సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.రాజారామ్మోహన్రాయ్, డిఎన్విడి.ప్రసాద్, అజయకుమారి, శ్రీనివాస్, రంగారావు, కళ్యాణి, ఝాన్సీ, పివి.ప్రతాప్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, గుబ్బల గోపీ, ఎన్.ఆదినారాయణబాబు, వల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై తిరుగుబాటు ఎగరవేసిన సర్దార్ భగత్సింగ్, సుఖ్దేవ్, రాజ్ గురు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు, సిఐటియు నాయకులు కర్జాటపు నరసింహరావు కొనియాడారు. స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన అమరవీరులు భగత్సింగ్, సుఖ్దేవ్, రాజ్గురు 93వ వర్ధంతి సందర్భంగా వేల్పూరులో స్థానిక మినీ బైపాస్ రోడ్డులో భగత్సింగ్ సెంటర్ వద్ద ఆయన చిత్రపటానికి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ పెంచి పోషిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పికొడుతూ అమరవీరుల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసా వెంకటేశ్వరరావు, సోరపల్లి రామకృష్ణ, కుడకా వీరభద్రరావు, వాటాల నాగేశ్వరరావు, కరేళ్ల రాంబాబు, విశ్వనాథం సుబ్బారావు, యండమూరి నాగేంద్ర, రుద్రాక్షల శ్రీనివాస్, విశ్వనాథం మహేష్, రామేశ్వరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్ వీరోచిత పోరాటం సాగించిన భగత్సింగ్, సుఖ్దేవ్, రాజ్గురు త్యాగాలు మరువలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. స్థానిక మెంటేవారితోట సిపిఎం కార్యాలయం వద్ద శనివారం అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవకారులైన భగత్సింగ్, సుఖ్దేవ్, రాజ్గురు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ వారి ప్రాణత్యాగాలు, ఆశయాలు మరువలేనివన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.వైకుంఠరావు, కార్యకర్తలు ఒడుగు వెంటకటేశ్వరరావు, లత, రత్నకుమారి పాల్గొన్నారు.



భీమవరంలో...

భీమవరంలో కొవ్వొత్తుల ర్యాలీ

భీమవరంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి ప్రారంభమైన కొవ్వొత్తులు ర్యాలీ ప్రకాశం చౌక్ వరకు సాగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు, పట్టణ పౌర సమాఖ్య జిల్లా కన్వీనర్ వైకుంఠరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఉన్నిచల్లబోయిన వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు శ్రీను, బంగారు వరలక్ష్మి, బంగారు పెద్దిరాజు, అప్పన్న ధనలక్ష్మి, పాల్గొన్నారు.



గణపవరంలో...

గణపవరం : మల్లపురాజు పేట వద్ద నిర్వహించిన భగత్ సింగ్ వర్ధంతి సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ మాట్లాడారు. మోడీ మూడోసారి అధికారంలోకి రావడానికి అనేక దిగజారుడు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. దేశ సంపదను బ్రిటిష్వారికి చెందకుండా ఆనాడు భగత్ సింగ్ పోరాడితే ఈనాడు మోడీ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నట్లు చెప్పారు. అనంతరం కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు. కౌలురైతు సంఘం నాయుకులు పి.నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సోడాదాసి సంజీవరావు, నరాలశెట్టి రామకృష్ణ రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

యలమంచిలి : చించినాడ గ్రామం అరుంధతిపేటలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాతిరెడ్డి జార్జి మాట్లాడారు. తొలుత భగత్సింగ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు గొల్ల ఏడుకొండల, శ్రీనివాస్, చెల్లిబోయిన వడ్డీకాసులు, తెన్నేటి స్టాలిన్, ముమ్మిడివరపు ఆంజనేయులు, చెట్టిమి భాస్కరరావు, గోగినేని శ్రీనివాస్, పల్లేరు వెంకటస్వామి పాల్గొన్నారు.

ఆచంట : ఆచంట కచేరి సెంటర్లో భగత్సింగ్ విగ్రహానికి డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు తోటపల్లి సత్యనారాయణ, తలుపూరి బుల్లబ్బాయి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్విఎన్.శర్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సిర్రా నరసింహమూర్తి, వద్దిపర్తి అంజిబాబు, తోటపల్లి సత్యనారాయణ, తలుపూరి బుల్లబ్బాయి, కుసుమే జయరాజు, రాంబాబు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ సుమిత్కుమార్



స్ట్రాంగ్ రూమ్లను తనిఖీ చేస్తున్న కలెక్టర్ సుమిత్కుమార్

ప్రజాశక్తి - ఆచంట

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఎన్నికల్లో సమర్ధవంతంగా సేవలందిస్తూ అందరూ సమన్వయంగా పనిచేస్తూ ముందుకెళ్లాలని కలెక్టర్ సుమిత్కుమార్గాంధీ అన్నారు. స్థానిక ఎంవిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల సామగ్రి భద్రపరిచే స్ట్రాంగ్ రూములను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నిర్వహణకు ఓటింగ్ యంత్రాలు ఇతర పోలింగ్ సామగ్రి పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద సీసీ కెమెరాలతో పటిష్టంగా ఉంచాలన్నారు. ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కు కోసం ఏప్రిల్ 15 లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఓటు హక్కు వినియోగంపై ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. భీమవరంలో ఎస్ఆర్కెఆర్ కళాశాలలో మూడు నియోజవర్గాలకు సంబంధించి, భీమవరం విష్ణు కళాశాలలో నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు కచ్చితంగా పాటించాలన్నారు. అధికారులు కూడా నియమాలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు అధికారులు సహకరించాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యంగా ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా 186 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు పటిష్టంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా జరిగే అక్రమాలను సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామినాయుడు, తహశీల్దార్ ఐపి శెట్టి, ఎంపిడిఒ నరసింహప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ రాంప్రసాద్ రాజు, సుగుణ సంధ్య, ఎంఇఒ ఉషారాణి, జయలలిత, నాగిరెడ్డి, జివి.నరసింహారావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన జెసి

పాలకోడేరు : మండల పరిధిలోని విస్సాకోడేరు, గొరవనమూడి, పెన్నాడ, శృంగవృక్షం గ్రామాల్లోని పోలింగ్కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిఎన్.ప్రవీణ్ఆదిత్య శనివారం పరిశీలించారు. 104, 105, 106, 107, 108, 179, 180, 102, 103, 167, 168, 173, 174, 175, 176, 178 నెంబర్ల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అధికారులను వివరాలను తెలుసుకున్నారు. కేంద్రాలవారీగా ఓటర్లు, కల్పించిన సౌకర్యాలు, చేపట్టిన చర్యలు, చేపట్టాల్సిన చర్యలపై ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉందని పటిష్టంగా చర్యలు చేపట్టాలన్నారు. నియమావాళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు తహశీల్దార్ కె.నాగార్జున, ఆర్ఐ నాగభూషణంనాయుడు, సెక్టర్ అధికారులు నరసింహరావు, సత్యనారాయణరాజు, పంచాయతీ కార్యదర్శులు, బూత్ లెవెల్ అధికారులు ఉన్నారు.

ప్రత్యేక ఉపకారాగారం తనిఖీ

ప్రజాశక్తి - భీమవరం

స్థానిక ప్రత్యేక ఉప కారాగారాన్ని భీమవరం ఒకటో సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి.సురేష్బాబు శనివారం తనిఖీ చేశారు. రిమాండ్ నిందితుల కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. వంటశాలను, ఆహార పదార్థాలను, జైల్ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి నీటి గుంటలు లేకుండా చూడాలన్నారు. క్రమశిక్షణ కలిగి సత్ప్రవర్తనతో ఉండాలన్నారు. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందే విధంగా ప్రతిఒక్కరిలో పరివర్తన రావాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ను పరిశీలించి, ప్రతి మెడిసిన్ కవర్పై మెడిసిన్ కాలాతీత తేదీ కనిపించేలా చూడాలని జైలు సిబ్బందికి సూచించారు. ఆయనతో పాటు జైలు విజిటింగ్ లాయర్ బి.లోకేశ్వరరావు ఉన్నారు.

ముగ్గురు వాలంటీర్లు తొలగింపు

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని మల్లవరం గ్రామపంచాయతీ గూడూరు దుర్గాప్రసాద్, దేవగుప్తపు సాయిజగదీష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, వీరిని విధుల నుంచి తొలగించామని ఎంపిడిఒ ఎం.వి.రమణారావు తెలిపారు. వీరితో పాటు దర్భరేవులో బుద్ధరాజు ప్రశాంతి ఎన్నికల నియమావళి ఉల్లంఘించి వాట్సాప్ గ్రూపులో రాజకీయ సందేశాలు పంపిస్తున్నట్లు ధ్రువీకరించబడిందని ఎంపిడిఒ తెలిపారు. మండలంలో ముగ్గురు వాలంటీర్లను తొలగించినట్లు ఆయన తెలిపారు.

మెరుగైన వైద్యసేవలందించండి

డిఎంహెచ్ఒ మహేశ్వరరావు

ప్రజాశక్తి - వీరవాసరం

రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మహేశ్వరరావు అన్నారు. కేర్ కాంపెయిన్ ప్రోగ్రాం ట్రెనింగ్ కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం వీరవాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ ట్రెనింగ్‌లో పాల్గొన్న ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి డిఎంహెచ్ఒ మాట్లాడుతూ మాతాశిశు మరణాలు నివారించడంలో, మెరుగైన వైద్య సేవలందించడంలో ఆరోగ్య సిబ్బంది పాత్ర కీలకమన్నారు. పూర్వకాలంలో మసూచి, లెప్రసీ, నారి కురుపు, ధనుర్వాతం, పోలియో వ్యాధులను నిర్మూలించడంలో వైద్య ఆరోగ్య శాఖ ఎనలేని కృషి చేసి వాటిని నిర్మూలించినట్లు చెప్పారు. మరిన్ని ప్రాణాంతక వ్యాధులను అరికట్టడంలో ప్రజలను చైతన్యవంతం చేయడంలో వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ దేవదాసు, వైద్యాధికారులు పి.నరేష్, పి.అనిల్ కిరణ్, పి.సత్యనారాయణరాజు, ఎస్.మోహసినతాజ్, పాలకోడేరు, తుందుర్రు, పెదకాపారం, కొణితివాడ, వీరవాసరం సిహెచ్ఒలు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

ఉచితంగా దంత పరీక్షలు

ప్రజాశక్తి - నరసాపురం

దంత క్షయం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నరసాపురం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పులపర్తి ప్రతాప్ అన్నారు. ఎన్‌టిఆర్ కాలనీలో సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాలబాలికలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ దంత వైద్యులు పిఎస్ఎన్.మూర్తి బాలబాలికలకు దంత వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా పులపర్తి ప్రతాప్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఘంటా భాస్కరరావు, మదర్, చైల్డ్ కేర్ డీసీ ఝూన్సీలక్ష్మి ఆర్థిక సాయంతో టూత్ బ్రష్‌లు, పేస్టులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పులపర్తి ప్రతాప్ హాస్టల్‌కి ఎల్ఇడి ఛార్జింగ్ బల్బులు అందించారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఏ పార్టీ అధికారంలోకొచ్చినా కార్మికులు, రైతుల సమస్యలపై చిత్తశుద్ధి ఉండటం లేదని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ విమర్శించారు. స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో రెండో రోజు శిక్షణా తరగతుల నేపథ్యంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అనే అంశంపై డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, లౌకికతత్వాన్ని కాపాడేవారికి ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు.

రూ.వంద కోట్లతో పట్టణాభివృద్ధి

భీమవరం ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం పట్టణాభివృద్ధికి గత ఐదేళ్లుగా రూ.వంద కోట్లకు పైబడి నిధులను వెచ్చించినట్లు ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం 20వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలను నేరుగా కలుసుకుని ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 39 వార్డుల్లో అవసరమైన చోట, శివారు ప్రాంతాల్లో ప్రజల సూచనల మేరకు సీసీ రోడ్లు, డ్రెయిన్‌లను నిర్మించినట్లు చెప్పారు. అంతేకాకుండా భవిష్యత్తులో పట్టణంలో పెరిగే ప్రజలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి వ్యవస్థను అభివృద్ధి చేశామన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, వైద్యుల సలహాలు తప్పనిసరిగా తీసుకోవాలని భారతీయ ఆక్యూ పంచర్ వైద్య నిపుణులు చినమిల్లి నాగేశ్వరరావు అన్నారు. భీమవరం మార్నింగ్ కాఫీ క్లబ్‌కి విచ్చేసిన నాగేశ్వరరావును సత్కరించి వైద్య సలహాలు అడిగి తెలుసుకున్నారు. మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, క్లబ్ కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాసగుప్తా, మావుళ్లమ్మ ఆలయ మాజీ అధ్యక్షులు కారుమూరి సత్యనారాయణమూర్తి, పిఆర్ఒ భట్టిప్రోలు శ్రీనివాసరావు, తటవర్తి నారాయణమూర్తి, మానేపల్లి వెంకన్నబాబు, బొడ్డు వాసు, పులవర్తి రామకృష్ణ, గాదె నాగేశ్వరరావు, కనగర్ల కిషోర్, గుండు సుమూర్తి, కార్మూరి బదరి, సంకా బాబు పాల్గొన్నారు.

ఫిల్టర్ బెడ్ పరిశీలన

ప్రజాశక్తి - నరసాపురం

నీటి సరఫరా చేసే సమయంలో క్లోరిన్ పరీక్ష కచ్చితంగా నిర్వహించి ఆన్‌లైన్‌లో వివరాలు పొందుపరచాలని మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని హెడ్ వాటర్ వర్క్సును, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును, ఆలము నిలవలను, క్లోరిన్ గ్యాస్ సిలిండర్లను ఇంజినీర్‌తో కలిసి కమిషనర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలన్నారు. వేసవి దృష్ట్యా కుళాయి చెరువులో నీటిని పూర్తిస్థాయిలో నింపాలన్నారు. అనంతరం వాటర్ వర్క్సులోని రికార్డులను పరిశీలించారు.

బాధిత కుటుంబాలకు అంజిబాబు పరామర్శ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం 12వ వార్డు గునుపూడికి చెందిన పావురాల పెద్ద సూర్యనారాయణ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు శనివారం పరామర్శించారు. తాడేరు గ్రామానికి చెందిన మంకు నరసింహఆచార్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. తుందుర్రు గ్రామానికి ఆరేటి వెంకాయమ్మ కుటుంబ సభ్యులను, చీడే నాగరత్నం కుటుంబ సభ్యులను, అందే వీరస్వామి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన చికిత్స పొందుతున్న తుందుర్రు గ్రామానికి చెందిన దులగంచెట్టు నాగేంద్రను పరామర్శించారు.

బాలామృతంతో సమృద్ధిగా పోషక విలువలు

ప్రజాశక్తి - పోడూరు

బాలామృతంతో చిన్నారులకు పోషక విలువలు సమృద్ధిగా అందుతాయని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగపద్మ అన్నారు. మట్టపర్రు శివారు బోల్లేటి గుంట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ సిడిపిఒ సిహెచ్.ఇందిరా ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగపద్మ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారులు, గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం వెల్ బేబీ షో కార్యక్రమం, చిన్నారుల తల్లిదండ్రులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.

'ఓటు వేసి ఆశీర్వదించండి'

ప్రజాశక్తి - పోడూరు

తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని వైసిపి పాలకొల్లు అభ్యర్థి గుడాల గోపీ ప్రజలను కోరారు. మండలంలోని వద్దిపర్రులో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ ఎంఎల్ఎగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోడూరు జెడ్‌పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు, ఎంపిపి సబ్బితి సుమంగళి, వైసిపి మండల కన్వీనర్ పితాని చిన్న, వడ్లపాటి సురేష్, కలిదిండి గణపతిరాజు పాల్గొన్నారు.

పోషకాహారం కిట్లు అందజేత

పాలకొల్లు రూరల్ :ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి యూనిట్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డి.మహేశ్వరరావు టిబి వ్యాధిగ్రస్తులకు కో హాన్స్ ఫార్మ కంపెనీ వారు అందించిన పోషకాహారం కిట్లను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేశ్వరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్, డాక్టర్ ఎం.నవ్వజీవన్, ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - మొగల్తూరు

స్వతంత్ర సమపార్జునలో బ్రిటిష్ వారిని గడగలాడించిన మహోన్నత వ్యక్తి భగత్ సింగ్ అని పాఠశాల ఉపాధ్యాయుల కెఎస్ఎన్.రాజు అన్నారు. మండలంలోని ముత్యాలపల్లిలో బండి ముత్యాలమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో శనివారం భగత్ సింగ్ వర్ధంతిని ఆరోగ్య వర్షిని వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవాకర్త నాయుడు రాంబాబు, ఉపాధ్యాయులు ఉంగరాల వెంకన్న పాల్గొన్నారు.

ఆచంట : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సభ గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సభలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరేరామ్ పాల్గొని మాట్లాడారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు సీటు ప్లస్ 50 ప్రకారం మద్దతు ధర చట్టం చేయాలన్నారు. రైతుల రుణమాఫీ చేయాలని, కేరళ తరహాలో ఉపశమనం చట్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లుల శ్రీనివాస్, కడలి నాగరాజు, కార్మికులు గంటి ఆంజనేయులు, బొంతు ఏడుకొండలు పాల్గొన్నారు.

పాలకొల్లు : పాలకొల్లు పట్టణ పరిధిలోని జివిఎస్‌విఆర్ఎం మున్సిపల్ పాఠశాలలో విప్లవ వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రాయపూడి భవానీప్రసాద్ మాట్లాడారు.

పెనుగొండ : దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ ఆశయాలకు కృషి చేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కుసంపూడి సుబ్బరాజు అన్నారు. సిపిఎం కార్యాలయంలో శనివారం భగత్‌సింగ్ చిత్రపటానికి తుంట సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు షేక్ పాదుషా, నేలపు ఆదినారాయణ, వేడంగి సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్థూపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో స్వతంత్ర్య సమర యోధుల కుమారులు దంతులూరి సత్యనారయణరాజు (మ్యాజిక్ స్టార్ బోసు) మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వోదయ మండలి కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, అరసవల్లి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం అనంతరం విద్యార్థులతో నినాదాలు చేసి శాంతి ర్యాలీ చేపట్టారు.

పెంటపాడు : పెంటపాడులో సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి, వెంకట్రావు మాట్లాడారు.

నరసాపురం : స్థానిక మీరా స్మారక గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వహణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు పొన్నాడ రాము, నోములకొండ, కె.లక్ష్మి పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ శివ రామరాజుపై కేసు

పాలకోడేరు :ఉండి మాజీ ఎంఎల్ఎ, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగనున్న వేటుకూరి వెంకట శివరామరాజుపై ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసు నమోదైంది. పాలకోడేరు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం... శివరామరాజు తన అనుచరులతో కలిసి ఈ నెల 20వ తేదీన మండలంలో సుమారు 40 కార్లతో ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఈ యాత్ర నిర్వహించినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సహాయ ఎన్నికల అధికారి, పాలకోడేరు తహసీల్దార్ నాగార్జున పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయనపై కోడ్ ఉల్లంఘన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం : చీఫ్ విప్

మొగల్తూరు :ప్రజా సంక్షేమమే వైసిపి ధ్యేయమని చీఫ్ విప్ ప్రసాదరాజు అన్నారు. మండలంలోని పేరుపాలెం సౌత్ పంచాయతీలోని మోకావారిపాలెం, దిబ్బలపల్లవపాలెం, లైన్ పల్లవపాలెం, తదితర ప్రాంతాల్లో ప్రజాశ్వీరాద కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

ప్రజాశక్తి - ఉండి

మండలవ్యాప్తంగా శనివారం నిర్వహించిన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఉండి ఎంఇఒ జ్యోతి అన్నారు. శనివారం జరిగిన భౌతిక శాస్త్రం పరీక్షకు 806 మంది విద్యార్థులకు 705 మంది హాజరయ్యారని 101 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

నరసాపురం :మండలంలో పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎంఇఒ పి.పుష్పరాజ్యం తెలిపారు. ఫిజిక్స్ పరీక్షకు మండలవ్యాప్తంగా 1813 మంది విద్యార్థులకు 1753 హాజరవ్వగా 60 మంది గైర్హాజరయ్యారు.

తాడేపల్లిగూడెం :మండలంలో పదో తరగతి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఎంఇఒ పిఎంకె.జ్యోతి తెలిపారు. తాడేపల్లిగూడెం పట్టణం, మండలం కలిపి 13 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 2457 మంది విద్యార్థులకు 2389 మంది హాజరయ్యారని, 68 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ప్రయివేటు విద్యార్థులు 505 మందికి 335 హాజరయ్యారని 170 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

మొగల్తూరు : మండలంలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో శనివారం పదో తరగతి పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు ఎంఇఒ యు.శ్యామ్యూల్‌జాన్ తెలిపారు. 896 మంది విద్యార్థులకు 858 మంది హాజరయ్యారని, 38 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

పాఠశాలలో కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే

నరసాపురం :సంసిద్ధ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో కిండర్ గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉప విద్యాశాఖాధికారి డి.శ్రీరామ్ మాట్లాడారు. చిన్న పిల్లలు చక్కని వస్త్రధారణతో సంగీతం, నృత్యం, స్కిట్ వంటి విభిన్న కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రిన్సిపల్ మెట్ల సురేష్ మాట్లాడారు.

ఆర్‌టిసి ప్రయాణికులకు బహుమతులు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికుల సురక్షితంతో పాటు ప్రతి 15 రోజులకోసారి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామని తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ యేలూరి సూర్యనారాయణమూర్తి తెలిపారు. జంగారెడ్డిగూడెం, ఆచంట, గణపవరం, భీమవరం రూట్లలో మార్చి రెండో తేదీ నుంచి మార్చి 16 వరకు ప్రయాణించిన వారి టికెట్లు శనివారం ఉదయం 11 గంటలకు తాడేపల్లిగూడెం బస్‌స్టేషన్‌లో ప్రయాణికుల సమక్షంలో లక్కీ డీప్ నిర్వహించారు. ఈ లక్కీ డీప్ విజేతలకు తాడేపల్లిగూడెం జివి మాల్ షాప్, సెలబ్రేట్ వారి ఆర్థిక సౌజన్యంతో బహుమతులను అందించారు.

చిరుధాన్యాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - యలమంచిలి

చిరుధాన్యాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హసీనా అన్నారు. పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని చించినాడ గ్రామంలో ఉన్న నాలుగు అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు, తల్లిదండ్రులకు, గర్భిణులకు, బాలింతలకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు బి.రజిని, ఎస్.సుజాత, బి.భారతి, ఎస్.సత్యజ్యోతి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - ఉండి

ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యంగా ఉంటారని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నూకరాజు అన్నారు. మండలంలోని పెదపుల్లేరులో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఐజెయు పిలుపులో భాగంగా ఎపియుడబ్ల్యూజె అనుబంధంగా ఉన్న తాడేపల్లిగూడెం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్త జర్నలిస్టుల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న పాత్రికేయుల భద్రత కోసం ప్రభుత్వం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు వేతన సవరణ కోసం వేజ్ బోర్డును ఏర్పాటు చేయాన్నారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం పర్యవేక్షకులు ఎల్.నరసింహరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎపియుడబ్ల్యూజె జిల్లా ప్రధాన కార్యదర్శి గజపతి వరప్రసాద్, ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఆచంట :దశాబ్దాల కాలంగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎపిడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు జక్కంశెట్టి శ్రీనివాస్ అన్నారు. జర్నలిస్టుల జాతీయ కోర్కెల దినోత్సవం సందర్భంగా, భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆచంట తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీకి వినతిపత్రం అందించారు.

నరసాపురం : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో ఉంచాలని, అధికారం వచ్చిన అనంతరం వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇజ్రాయెల్, మారుతీరావు కోరారు. భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఎపియుడబ్ల్యూజె పిలుపుమేరకు స్థానిక ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ, గంట ఆనందరాజు, పాండురంగారావు, చెరుకూరి రాజేష్, రాంబాబు, సత్యనారాయణ, ప్రభాకర్ పాల్గొన్నారు.

పాలకొల్లు : దేశంలో ప్రెస్ కమిషన్, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పాలకొల్లు ప్రెస్ క్లబ్ సభ్యులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ, కార్యదర్శి ఎంఎన్‌వి.సాంబశివరావు, జిల్లా కోశాధికారి మచ్చర్ల శ్రీనివాస్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పిటి.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పులపర్తి నాని, జిల్లా చిన్న, పత్రికల సంఘం అధ్యక్షులు కాగిత సూర్యనారాయణ పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన కొవ్వలి

నరసాపురం : టిడిపి అధిష్టానం పిలుపుమేరకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబును టిడిపి సీనియర్ నేత, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్‌నాయుడు ఉండవల్లిలోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొవ్వలి రాంమోహన్ నాయుడు ఎంఎల్ఎ రేసులో ఉన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే తగిన గుర్తింపు దక్కుతుందని హామీ ఇచ్చారని నాయుడు అనుచరులు తెలిపారు.

ప్రకటన

ఏలూరు జిల్లా, ముసునూరు మండలం, కాట్రేనిపాడు గ్రామం, ప్రత్తిపాటి యేసునాదం, తండ్రి: లక్ష్మయ్య ఇచ్చిన ప్రకటన. నా తండ్రి ప్రత్తిపాటి లక్ష్మయ్య ది. 15-03-1975న మా ఇంటి దగ్గర మరణించినారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల ముసునూరు మండల తహశీల్దార్ వారికి వారం రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు:
ప్రత్తిపాటి యేసునాదం
కాట్రేనిపాడు గ్రామం
ముసునూరు మండలం, ఏలూరు జిల్లా
సెల్: 62816 12147

పాస్‌పోర్టు పోయినది

పాలకొల్లు పట్టణంకు చెందిన ఉల్లంపర్తి సురేష్‌బాబు (ఆధార్ 909272907635) తెలుపుకొను విన్నపం ఏమనగా, నేను ది. 11-3-2024 సోమవారం మా ఇంటి నుంచి పాలకొల్లు పట్టణంలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు నెంబర్ **M2865811** వైజాగ్‌లో 09-10-2014లో జారీ చేసింది. జిరాక్స్ తీయు నిమిత్తం మోటార్ సైకిల్‌పై వెళు తుండగా దారిలో పడిపోయినవి. ఎంత వెతికిన దారిలో దొరకలేదు. ఎవరికైన దొరికినతే నాకు అందజేయగలరు.

ఉల్లంపర్తి సురేష్‌బాబు
S/o. లాజర్, డోర్ నెం. 3-5-3/3
శ్రీ కృష్ణ నగర్, జిడిఎం చర్చ్ వద్ద
28వ వార్డు, పాలకొల్లు
సెల్: 8341559147

ప్రకటన

మా క్లయింటున్నూ, ప॥గో॥జిల్లా, తణుకు మండలం, తణుకు వేమవరం, రి.స. నెం. 6/7ఎ రు చిరునామా కలిగి వ్యాపారం చేసిన Siri Consructions (Reg. No. 90/2015) అను భాగస్వామ్య వ్యాపార సంస్థను అందలి భాగస్వాములు అనగా దుర్గా కోటేశ్వరరావు గారి కుమారుడు (1) దుర్గా శ్రీనివాసరావు, వీరి భార్య (2) దుర్గా శ్రీదేవి, సవరం నాశయ్య గారి కుమారుడు (3) సవరం కబీర్‌దాస్, వీరి భార్య (4) సవరం జయలక్ష్మి, లేటు చిలుకూరి నాగన్న గారి కుమారుడు (5) చిలుకూరి రామకృష్ణ మోహన్ ప్రసాద్, వీరి భార్య (6) చిలుకూరి రత్నకుమారి, మునకాల ఎస్.ఎస్.వి.ప్రసాద్ గారి భార్య (7) మునకాల శిరీష, అనువార్లు అందరూ కలసి ది. 19-01-2024వ తేదీన స్వచ్ఛందంగా రద్దు చేసుకున్నారనిన్నీ, కావున సదరు భాగస్వామ్య వ్యాపార సంస్థ ఆరోజుతో రద్దు కాబడినదనిన్నీ, ఇందు మూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది.

గోటేటి సత్య వెంకట వరప్రసాద్
తణుకు — అడ్వకేట్, తణుకు
ది.21-03-2024 — సెల్: 9333444355

మహారాజశ్రీ రాజోలు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 102/2021

మధ్య:
మాదు లక్ష్మీనారాయణ -వాది
&
కొల్లి ఏసురత్నం, S/o. సాల్మన్‌రాజు, గోరింతోట గ్రామం, ఉండి మండలం, పశ్చిమగోదావరి జిల్లా. -ప్రతివాది

పై నంబరు దావాలో ప్రతివాదికి ఎన్ని పర్యాయములు సమన్లు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు పోస్టల్ ద్వారా పంపినను, ప్రతివాది తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా వాయిదా తెలియచేయవలసినదిగా ఆర్డరు వేసియున్నందున ఈ ప్రకటన జారీ చేయడమైనది. ప్రతివాది యొక్క **వాయిదా 27-03-2024 సం॥రం తేదీ అయి వున్నది. సదరు తేదీన ఉదయం 10.30 గం॥ని॥లకు** పై కోర్టు వారి ఎదుట ప్రతివాది స్వయముగా గాని, లేక తన తరపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల ప్రతివాది పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(By Order)
K.SESHAGIRI RAO, Advocate
Razole, Dr. B.R.A.Konaseema Dist., A.P.,

గ్రామపంచాయతీ కార్యాలయము, కుప్పనపూడి

టెండరు నోటీసు

రి.క. నెం./2024 — తేది.23-03-2024

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, కుప్పనపూడి గ్రామపంచాయతీకి 2024-2025 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2024 నుండి 31-3-2025 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 26-03-2024 సంవత్సరము తేదీన ఉదయం 11.00 గంటల వరకు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన, ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిర్వహణకు 4 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 3 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్సు సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయతీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.

సం/- **పి.యన్.పి.ఆనంద్ భూషణ్**
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, కుప్పనపూడి
ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఈ.పి. నెం. 47/2018 ఇన్ ఓ.ఎస్. నెం. 316/2010

బిట్వీన్:
కోరా రామారావు -డి. హెచ్. ఆర్
మరియు
1. గుణ్ణం భాగ్యలక్ష్మి (డైడ్)
2. పువ్వాడ సత్యనారాయణ
3. పువ్వాడ సురేష్
4. పువ్వాడ మల్లిఖార్జున -జె.డి.ఆర్స్

డి. హెచ్. ఆర్ తరపున దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు వారెంట్ గ్రంధంలో జె.డి.ఆర్‌లు 2 నుండి 4 అయిన మీకు పై గ్రంధంలో నోటీసులు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిస్టర్డు పోస్టు ద్వారా పలుమార్లు పంపించిననూ, అవి మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 01-04-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గం॥ ని॥లకు** హాజరు కావలెను. మీరు స్వయంగా కానీ, మీ తరపు ప్లీడరు గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇవటూరి కిషోర్
తణుకు — డి. హెచ్. ఆర్. తరపు అడ్వకేట్
తేది:21-03-2024 — సెల్: 9848544550

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఈ.పి. నెం. 48/2018 ఇన్ ఓ.ఎస్. నెం. 8/2011

బిట్వీన్:
నున్న వెంకట శ్రీదేవి -డి. హెచ్. ఆర్
మరియు
1. గుణ్ణం భాగ్యలక్ష్మి (డైడ్)
2. పువ్వాడ సత్యనారాయణ
3. పువ్వాడ సురేష్
4. పువ్వాడ మల్లిఖార్జున -జె.డి.ఆర్స్

డి. హెచ్. ఆర్ తరపున దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు వారెంట్ గ్రంధంలో జె.డి.ఆర్‌లు 2 నుండి 4 అయిన మీకు పై గ్రంధంలో నోటీసులు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిస్టర్డు పోస్టు ద్వారా పలుమార్లు పంపించిననూ, అవి మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 01-04-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గం॥ ని॥లకు** హాజరు కావలెను. మీరు స్వయంగా కానీ, మీ తరపు ప్లీడరు గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇవటూరి కిషోర్
తణుకు — డి. హెచ్. ఆర్. తరపు అడ్వకేట్
తేది:21-03-2024 — సెల్: 9848544550

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఈ.పి. నెం. 50/2018 ఇన్ ఓ.ఎస్. నెం. 286/2010

బిట్వీన్:
నున్న వెంకట శ్రీదేవి -డి. హెచ్. ఆర్
మరియు
1. గుణ్ణం భాగ్యలక్ష్మి (డైడ్)
2. పువ్వాడ సత్యనారాయణ
3. పువ్వాడ సురేష్
4. పువ్వాడ మల్లిఖార్జున -జె.డి.ఆర్స్

డి. హెచ్. ఆర్ తరపున దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు వారెంట్ గ్రంధంలో జె.డి.ఆర్‌లు 2 నుండి 4 అయిన మీకు పై గ్రంధంలో నోటీసులు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిస్టర్డు పోస్టు ద్వారా పలుమార్లు పంపించిననూ, అవి మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 01-04-2024వ సం॥రం తేదీన ఉదయం 10.30 గం॥ ని॥లకు** హాజరు కావలెను. మీరు స్వయంగా కానీ, మీ తరపు ప్లీడరు గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇవటూరి కిషోర్
తణుకు — డి. హెచ్. ఆర్. తరపు అడ్వకేట్
తేది:21-03-2024 — సెల్: 9848544550

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి వారి కోర్టులో, జూనియర్ డివిజన్

O.S. 346/2021

మధ్య:
విజయా బ్యాంకు Now బ్యాంక్ ఆఫ్ బరోడా
Rep. by its మేనేజర్, తణుకు -వాది
మరియు
1. వేముల లక్ష్మణ, S/o. మోహనరావు, హిందూ, పురుషుడు, 32 సం॥లు, డో.నెం. 4-115, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. సన్నిధిరాజు రామకృష్ణ, S/o. రామారావు, హిందూ, పురుషుడు, 50 సం॥లు, డో.నెం. 4-114, గగ్గిపర్రు, యలమంచిలి మండలం. -ప్రతివాదులు

ప్రకటన

పై నెంబరు గ్రంధములో మీ ఇరువురికి శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్సు పంపినప్పటికిన్నీ అమలు జరుగనందున శ్రీ కోర్టు వారు సమన్సు గురించి పేపర్ పబ్లికేషన్ ఉత్తర్వులు ఇచ్చియున్నారు. పై నెంబరు గ్రంధము **ది. 27-3-2024వ తేదీకి వాయిదా అయివున్నది.** కావున మీరురువురు ఈ ప్రకటన వెలువడిన 30 రోజులలో శ్రీ కోర్టు వారి ఎదుట **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, లేక మీ యొక్క ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో సదరు గ్రంధము మీ యొక్క పరోక్షములో తీర్మానింపబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
O.N.కృష్ణ, అడ్వకేట్
తణుకు — తణుకు-534211
ది.23-3-2024 — సెల్:9848199440

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) (FTC) కొవ్వూరు వారి కోర్టులో

I.P. No. 5/2024

Between:
పిటీషనరు: అయినాల శ్రీనివాసరావు
AND
రెస్పాండెంట్లు:
1) సత్యవరపు సత్యనారాయణ, S/o. కోటేశ్వరరావు, జంగారెడ్డిగూడెం
2) పసుమర్తి వెంకట సత్యనారాయణ, S/o. కోటయ్య, జంగారెడ్డిగూడెం
3) పసుమర్తి సాయికుమార్, S/o. మంగయ్య, జంగారెడ్డిగూడెం
4) The Official Receiver, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు

పై నెంబరు గ్రంధము నందు 1వ రెస్పాండెంటును Insolvent గా Declare చేయించమని ది. 23-11-2023 సం॥రం తేదీన రిజిష్టర్డ్ కాబడిన దస్తావేజు నెం. 7953/2023 క్రియ దస్తావేజును Annul చేయించమని కోరుచూ పిటీషనరు పై నెంబరు I.P దాఖలు చేయించుకుని యున్నారు. సదరు I.P గ్రంధము ది. 11-4-2024 నకు వాయిదా ఉండియున్నది. సదరు విషయము యీ నెంబరు 1 to 4 రెస్పాండెంట్లకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చుచూ ఇతరులకెవ్వరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న **ది. 11-4-2024న ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను.

//By Order//
VOBILISETTI SAI KRISHNA
Dt: 22-3-2024 — Advocate, Tanuku

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి. నెం. 8/2023 ఇన్ ఓ.ఎస్. నెం. 279/2014

బిట్వీన్:
పులుకూరి రమాదేవి, భర్త: చౌదరయ్య, హిందూ, స్త్రీ, 42 సం॥లు, గృహిణి, డోర్ నెం. 1-43, రామన్నగూడెం గ్రామం, తాడేపల్లిగూడెం మండలం, ప॥గో॥జిల్లా, టిపిజి/ఎస్‌సిజె. -డి. హెచ్. ఆర్.
మరియు
1) శీలంశెట్టి శివ సత్యనారాయణ వరప్రసాద్, S/o. (లేటు) శ్రీనివాసరావు, హిందూ, పురుషుడు, వ్యాపారం, 33 సం॥లు, డోర్ నెం. 1-12-47/1, కె.ఎన్.రోడ్డు, తాడేపల్లిగూడెం-1, ఎస్‌సిజె.
2) శీలంశెట్టి నాగేంద్రబాబు, S/o. (లేటు) శ్రీనివాసరావు, హిందూ, పురుషుడు, వ్యాపారం, 32 సం॥లు, డోర్ నెం. 1-12-47/1, కె.ఎన్.రోడ్డు, తాడేపల్లిగూడెం-1, ఎస్‌సిజె.
3) శీలంశెట్టి పెరుమాళ్ళ నాయుడు, S/o. (లేటు) శ్రీనివాసరావు, హిందూ, పురుషుడు, వ్యాపారం, 30 సం॥లు, డోర్ నెం. 1-12-47/1, కె.ఎన్.రోడ్డు, తాడేపల్లిగూడెం-1, ఎస్‌సిజె.
4) శీలంశెట్టి వెంకటలక్ష్మీ, భర్త: (లేటు) శ్రీనివాసరావు, హిందూ, స్త్రీ, 87 సం॥లు, డోర్ నెం. 1-12-47/1, వ్యాపారం, కె.ఎన్.రోడ్డు, తాడేపల్లిగూడెం-1, ఎస్‌సిజె. -జె.డి.ఆర్.

పై నెంబరు గ్రంధములో డి.హెచ్.ఆర్. గారు శ్రీ కోర్టు వారి ద్వారా మిమ్ములను శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావాలని పలుమార్లు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికీ మీరు కోర్టు నోటీసులు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారనిన్నీ, కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 19-04-2024వ తేదీ శుక్రవారం నాటికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
తాడేపల్లిగూడెం — **జి.వి.ద్వారకానాథ్**
25-3-24 — డి. హెచ్.ఆర్. తరపు న్యాయవాది